ChimataMusic.com
Patha Patala Parnasala

# వీణ నాది.. తీగ నీది.. తీగచాటు రాగముంది

**చిత్రం: కటకటాల రుద్రయ్య (1978)**

**పాడినవారు: బాలు, సుశీల**

**సంగీతం: జె.వి. రాఘవులు**

**గీత రచయిత:**

---

పల్లవి:

ఆ ఆ ఆ అ హో.. అ ఆ ఆ ఆ హ హో

వీణ నాది.. తీగ నీది.. తీగచాటు రాగముంది

పువ్వు నాది.. పూత నీది.. ఆకుచాటు అందముంది

వీణ నాది.. తీగ నీది.. తీగచాటు రాగముంది

తీగచాటు రాగముంది..

ఉ ఉ ఊ ఊ హూ.. ఉ ఉ ఊ ఊ హూ

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

తొలిపొద్దు ముద్దాడగానే.. ఎరుపెక్కె తూరుపు దిక్కు

తొలిచూపు రాపాడగానే.. వలపొక్కటే వయసు దిక్కు

వరదల్లే వాటేసి.. మనసల్లే మాటేసి.. వయసల్లే కాటేస్తే చిక్కు

తీపి ముద్దిచ్చి తీర్చాలి మొక్కు

వీణ నాది.. తీగ నీది.. తీగచాటు రాగముంది

తీగచాటు రాగముంది..

ఉ ఉ ఊ ఊ హూ.. ఉ ఉ ఊ ఊ హూ

చరణం 2:

మబ్బుల్లో మెరుపల్లే కాదూ.. వలపు వాన కురిసి వెలిసిపోదు

మనసంటే మాటలు కాదు.. అది మాట ఇస్తే మురిసిపోదు

బ్రతుకల్లే జతగూడి.. వలపల్లే వనగూడి.. ఒడిలోనే గుడికట్టే దిక్కు

నా గుడిదీపమై నాకు దక్కు

వీణ నాది.. తీగ నీది.. తీగచాటు రాగముంది

తీగచాటు రాగముంది..

ChimataMusic.com

Patha Patala Parnasala